64)దేసాళం/మోహన

ప॥ కనకగిరిరాయ యేగతి నాడబరచేవో। వినవయ్య సతినీకు విన్నవించుమనెను॥

చ॥ చెలియకు నీ విచ్చిన చెంగలువ పూదండ। కలికి యెవ్వతె నీకు గానుకిచ్చెనో।
పలుచగా నిందు మీద బసపంటి వున్నదిలె। నెలత యీగురుతులు నీకు జూపుమనెను॥

చ॥ కాంతకు నీవు మెడ గప్పినట్టి కంటసరి। చెంతల నీకెవ్వతె వుచిత మిచ్చెనో।
పంతాన నొక దిక్కున బసిడిపూస వున్నది। అంతయు దెలియ నిన్ను నడిగె రమ్మనెను॥

చ॥ భామగూడు నీవిచ్చినపైడి వ్రాతచీర యిది। కామించి యెవ్వతె నీకు గట్నమిచ్చెనో।
ఆమీద శ్రీవేంకటేశ అదె విలాసమున్నది। యేమతకమో యిది యెరిగించుమనెను॥